Website: www.subhatelangana.in

బుధవారం
23 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 166
పేజీలు : 6
వెల : 3/-

RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

## మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు



- ఇండిగో విమానాలు మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లింపు..!
- ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన
- సోమవారం రాత్రి నుంచి 30కిపైా బెదిరింపులు
- గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు

## శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా




- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ.. కీలక వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుంది
- "రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను
- శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం



## సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు

- ఢిల్లీ పలు రాష్ట్రాల్లో సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు
- సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు
- సోమవారం అర్ధరాత్రి మెయిల్ రూపంలో బెదిరింపు
- దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు
- సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్లో పోలీసుల తనిఖీలు

# ఎన్ఐసీకి చేతికి ధరణి పోర్టల్

- ధరణి పోర్టల్ నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం
- ధరణి పోర్టల్ నిర్వహణను కేంద్ర సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన తెలంగాణ
- మూడేళ్ల పాటు ధరణి పోర్టల్ నిర్వహణకు కుదిరిన ఒప్పందం
- పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగిస్తామని వెల్లడి
- ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు

శుభ తెలంగాణ హైదరాబాద్

గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మిగతా3లో




## తీవ్ర తుఫానుగా వాయుగుండం

- ఈ జిల్లాలకు వర్ష సూచన
- తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం
- గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు

శుభ తెలంగాణ హైదరాబాద్

తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ - మిగతా3లో



## బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ధ్వజం
- 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు
- నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నాం
- పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం
- విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్
- పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

శుభ తెలంగాణ హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా - మిగతా3లో

# ఆర్థిక నిర్వహణ అద్వితీయం

- రుణాలు, వనరుల నిర్వహణలో రెండో స్థానం
- గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలు వెనక్కి
- 2014-2023 మధ్య తెలంగాణ రికార్డు స్థాయి వృద్ధి
- 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' ఆర్థిక సూచీలో వెల్లడి

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రబల ఆర్థికశక్తిగా రాష్ట్రం



శుభ తెలంగాణ హైదరాబాద్

పరిమితికి లోబడి అప్పులు తీసుకొంటూ ఆర్థిక క్రమశిక్షణను పాటించిన రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పక్కాప్రణాళికతో వినియోగించుకొని అభివృద్ధికి బాటలు వేసిన రాష్ట్రాల జాబితాలోనూ తెలంగాణ ముందువరుసలో నిలిచింది. కేసీఆర్ పాలనలో 2014-15 నుంచి 2022-23 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ సూచీలో తెలంగాణ అగ్రస్థానాన్ని సాధించింది. ఈ మేరకు ప్రఖ్యాత జర్నల్ 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' (ఈపీడబ్ల్యూ) తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో అప్పులు తీసుకోవడంలో ఆర్థిక క్రమశిక్షణను పాటించిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉన్నట్టు ఈపీడబ్ల్యూ తన తాజా సూచీలో వెల్లడించింది. 0.595 మార్కులతో తెలంగాణ ఈ జాబితాలో రెండో స్థానాన్ని ఆక్రమించింది. - మిగతా3లో



## ప్యాడీ నంబర్ 1 తెలంగాణ

- 168 లక్షల టన్నులతో దేశంలోనే అగ్రస్థానం
- ధాన్యం ఉత్పత్తి లెక్కలు వెల్లడించిన కేంద్రం
- రెండో స్థానంలో యూపీ, మూడో స్థానంలో బెంగాల్..
- పంజాబ్ నాలుగో స్థానానికి పరిమితం
- కేసీఆర్ వ్యవసాయ, రైతు సంక్షేమ పథకాలతో దేశ వ్యవసాయ రంగంపై తెలంగాణ ముద్ర
- రైతుబంధు, కాళేశ్వరం, ఇతర పథకాలతో భారీగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం
- ఐదేండ్లుగా రికార్డుల మీద రికార్డులు.. సాగు, ఉత్పత్తి అన్నింటా అదే జోరు

# సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ:** బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలకు చట్టాల్లో మార్పులు తెస్తామని కేంద్రం హెచ్చరిస్తున్నా బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. ఢిల్లీలోని సీఆర్పీఎఫ్ పాఠశాల సమీపంలో గత ఆదివారం జరిగిన పేలుడు సంఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా పలు సీఆర్పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో రెండు సీఆర్పీఎఫ్ స్కూళ్లు ఢిల్లీలో ఉండగా, ఒకటి హైదరాబాద్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. సోమవారం రాత్రి ఈ బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి.

ముందు జాగ్రత్త చర్యలుగా ఢిల్లీ పోలీసులు సీఆర్పీఎఫ్ పాఠశాలల వెలువల భద్రతను పెంచారు. తమిళనాడులోని సీఆర్పీఎఫ్ పాఠశాలకు కూడా బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ఆయా పాఠశాలలను సీఆర్పీఎఫ్ అప్రమత్తం చేసింది. పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, మంగళవారం ఉదయం 11 గంటలలోపు స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగలు ఈ-మెయిల్స్‌లో హెచ్చరించినట్టు చెబుతున్నారు. డీఎంకే మాజీ నేత జాఫర్ సిద్ధిఖ్‌ని ఎన్సీబీ, ఆ తర్వాత ఈడీ అరెస్టు చేయడాన్ని మెయిల్ పంపిన వ్యక్తి ప్రస్తావించినట్టు కూడా తెలుస్తోంది. అయితే ఈ మెయిల్‌తో ఢిల్లీలోని రోహిణి ఏరియాలో జరిగిన పేలుడుకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. పోలీసుల తనిఖీలలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో అవన్నీ ఉత్తుత్తి బెదిరింపులేనని తేలింది.


మరోవైపు, ఆదివారం ఉదయం ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ పాఠశాల సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై విచారణ ముమ్మరం చేశారు. ఘటనా స్థలంలో ముమ్మరంగా తనిఖీలు సాగించడంతో పాటు సీసీటీవీ కెమెరాలతో నిఘా, ఎన్ఎస్‌జీ రోబోలను మోహరించారు. అక్టోబర్ నెలలో పలు విద్యా సంస్థలకు బాంబు బెదిరింపులు రావడాన్ని కూడా సీరియస్‌గా పరిగణిస్తున్నారు. అక్టోబర్ 4న బెంగళూరులోని మూడు ఇంజనీరింగ్ కాలేజీలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దానికి ముందు తొమ్మిది విద్యాసంస్థలకు బాంబులు పెట్టామంటూ ఈ-మెయిల్స్ వచ్చాయి. పోలీసుల తనిఖీల్లో ఇవి ఉత్తుత్తి బెదిరింపులే అని తేలాయి.

### తమ కోసం కొన్ని నిమిషాలు కేటాయించాలని

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఆయన విజ్ఞప్తి

**కోల్‌కతా :** తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకి ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన ట్రైయినీ వైద్యురాలి తండ్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు హత్యాచార బాధితురాలి తండ్రి మంగళవారం లేఖ రాశారు. తమ కుమార్తెను అత్యంత దారుణ పరిస్థితుల్లో చూడాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తాము విపరీతమైన మానసిక ఒత్తిడితోపాటు నిస్సహాయ భావనలో ఉన్నామని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. మీరు ఎప్పుడు, ఎక్కడ ఏ ప్రదేశంలో తమకు అపాయింట్‌మెంట్ ఇచ్చిన తాము వచ్చేందుకు సిద్దంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

తానతోపాటు తన భార్య సైతం అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇస్తే.. వెళ్లి కలుస్తామన్నారు. తమకు అమిత్ షా మార్గదర్శనం చేయడంతోపాటు సహాయం సైతం చేస్తారని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కోసం కొన్ని నిమిషాలు కేటాయించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఆయన విజ్ఞప్తి చేశారు. అమిత్ షా అపాయింట్‌మెంట్‌పై బాధితురాలి తల్లి స్పందించారు. అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇస్తారని తాము చాలా ఆశాజనకంగా ఉన్నామన్నారు. అమిత్



షాతో సమావేశమైతే.. తమకు న్యాయం చేయాలని ఆయన్ని కోరతామన్నారు. అలాగే తమకు మార్గనిర్దేశం చేయాలని కూడా అడుగుతామని చెప్పారు. ఈ ఏడాది ఆగస్ట్ 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలు హత్యాచారానికి గురయ్యారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో మృతిరాలికి న్యాయం జరగాలి.. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి... అలాగే పని ప్రదేశాల్లో వైద్య సిబ్బందికి భద్రత చర్యలు చేపట్టాలని పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు ఈ ఘటన జరిగిన నాటి నుంచి ఆందోళన చేస్తున్నారు. వారితో మమతా బెనర్జీ ప్రభుత్వం చర్చలు జరిపింది. ఆ సమయంలో వారి డిమాండ్లను ప్రభుత్వం ముందు జూనియర్ డాక్టర్లు ఉంచారు. వాటిలో కొన్నింటిని అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో జూనియర్ డాక్టర్లు.. తమ సేవలను పాక్షికంగా నిర్వహించేందుకు సిద్దమయ్యారు. అయితే డిమాండ్ల అమలులో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. ఈ నేపథ్యంలో జూనియర్ డాక్టర్లు మళ్లీ ఆందోళన బాట చేపట్టారు. ఆ ఆందోళన నేటికి కొనసాగుతుంది. మరోవైపు ఈ హత్యాచార ఘటనకు సంబంధించిన దర్యాప్తును సీబీఐకి కోల్‌కతా హైకోర్టు అప్పగించింది. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్ అని ఇప్పటికే కోర్టుకు సమర్పించిన తన నివేదికలో సీబీఐ స్పష్టం చేసింది. ఇంకోవైపు.. కుమార్తెను కోల్పోయి.. ఆ తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు మార్గనిర్దేశనం చేయాలంటూ కేంద్ర మంత్రి అమిత్ షాకు ఈ మెయిల్ ద్వారా మంగళవారం బాధితురాలి తండ్రి లేఖ రాశారు.

# బీఎస్ఎన్ఎల్ లోగో మారింది

భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ సంస్థ లోగోలో మార్పులు చేసింది. కొత్తగా 5జీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కంపెనీ లోగోలో రంగుల్లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన సర్కిల్స్‌లో 4 సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 4జీ సేవలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. లోగోలో కాషాయం, తెలుపు, గ్రీన్ కలర్స్‌తో లోగోను రూపొందించింది. గతంలో రెడ్, బ్లూ, యాష్ కలర్స్‌తో లోగో ఉండేది. ఈ ప్రభుత్వ రంగ టెలికం సంస్థ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త ఫీచర్స్‌ని సైతం తీసుకువస్తున్నది. ఇందులో ఒకటి వినియోగదారులకు ఇబ్బందికరంగా మారిన స్పామ్ మెసేజ్‌లతో పాటు స్కామ్ కాల్స్‌ను ఆటోమేటిక్‌గా ఫిల్టర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. అలాగే, బీఎస్ఎన్ఎల్ తన ఫైబర్ ఇంటర్నెట్ యూజర్ల కోసం నేషనల్ వైఫై రోమింగ్ సేవలను సైతం ప్రారంభించింది. దాంతో యూజర్లు అదనపు ఛార్జీలు లేకుండా బీఎస్ఎన్ఎల్ హాట్‌స్పాట్స్‌లలో హైస్పీడ్ సేవలను పొందేందుకు అవకాశం కల్పించింది. దాంతో డేటా ఖర్చులు తగ్గుతాయని కంపెనీ పేర్కొంటుంది. అలాగే

BSNL Connecting Bharat
Securely • Affordably • Reliably

బీఎస్ఎన్ఎల్ 500కిపైగా లైవ్ ఛానెల్స్, పే టీవీ ఆప్షన్స్‌ని కలిగి ఉన్న కొత్త ఫైబర్ ఆధారిత టీవీ సర్వీసులను సైతం ప్రకటించింది. ఫైబర్ ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్లందరికీ అదనపు ఖర్చు లేకుండా అందుబాటులో ఉంటుంది. ఆటోమేటెడ్ కియోస్క్‌లను పరిచయం చేయడం ద్వారా కస్టమర్‌లు తమ సిమ్ కార్డులను నిర్వహించడాన్ని సులభతరం చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ కియోస్క్‌లు ప్రజలు తమ సిమ్ కార్డ్‌లను సులభంగా కొనుగోలు చేయడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి, మార్చుకోవడం తదితర సేవలను అందించనున్నది. మైనింగ్ కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్పెషల్ ప్రైవేట్ 5జీ నెట్‌వర్క్‌ను అందించేందుకు సీ-డీఏసీతో బీఎస్ఎన్ఎల్ జతకట్టింది. కొత్త నెట్‌వర్క్ స్వదేశీ సాంకేతికను ఉపయోగించనున్నది. అడ్వాన్స్‌డ్ టూల్స్, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా గనుల్లో భద్రతతో పాటు సామర్థ్యం మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నది. అలాగే బీఎస్ఎన్ఎల్ దేశపు తొలి డైరెక్ట్ టూ డివైజ్ (%ఱ2ఱ%) కనెక్టివిటీ సొల్యూషన్‌ను ప్రారంభించింది. ఉపగ్రహ, మొబైల్ నెట్‌వర్క్‌లను మిళితం చేయనున్నది. ఈ వినూత్న సేవ అత్యవసర పరిస్థితులు, మారుమూల ప్రాంతాలకు కీలకమైనది, సాధారణ కనెక్టివిటీ లేని ప్రదేశాల్లో సైతం డిజిటల్ చెల్లింపుల తదితర కార్యకలాపాలకు అనుమతి ఇస్తుంది. ఇక బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్‌ల కోసం మరో కొత్త ఫీచర్‌ను కూడా ప్రవేశపెట్టింది. ప్రత్యేకమైన మొబైల్ నంబర్‌లను పొందే అవకాశం కల్పిస్తున్నది. 9444133233, 94444099099 తరహా నెంబర్ల కోసం ఇ-వేలాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ అవకాశం మూడు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నది.

### మీ పిల్లలకు తమిళ పేర్లే పెట్టండి..

# యువ జంటలకు ఉధయనిధి స్టాలిన్ పిలుపు..!

తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్ర గీతంలో 'ద్రావిడ' పదాన్ని తొలగించడంపై అధికార డీఎంకే పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసున్నది. రాష్ట్ర గవర్నర్‌తో పాటు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నది. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ నూతన వధూవరులకు కీలక విజ్ఞప్తి చేశారు. తమిళనాడుపై హిందీని రుద్దేందుకు చాలామంది ప్రయత్నాస్తున్నారని.. ఈ పరిస్థితుల్లో యువ జంటలు తమకు పుట్టబోయే పిల్లలకు తమిళంలోనే పేరుపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన వధూవరులు తమ పిల్లలకు తమిళ పేర్లుపెట్టి హిందీని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ఎప్పటికీ హిందీని స్వీకరించదని స్పష్టం చేశారు. ఒకరు తమిళనాడు పేరును మార్చేందుకే ప్రయత్నించారని.. కానీ, రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరాలు రావడంతో క్షమాపణలు చెప్పారన్నారు. డీఎంకే పార్టీ, తమిళుడు ఉన్నంత వరకు ఎవరూ తమిళం, తమిళనాడు, ద్రావిడ పదాలను తుడిచివేయలేరన్నారు. తమిళనాడు ఎప్పటికీ హిందీ రుద్దడాన్ని ఆమోదించదంటూ ఆయన స్పష్టం చేశారు. ఇటీ వల చెన్నైలోని దూరదర్శన్ కేంద్రం స్వర్ణోత్సవం నేపథ్యంలో హిందీ మాసోత్సవం సందర్భంగా స్నాతకోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసింది. దీనికి తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమంలో గవర్నర్ రవి ప్రసంగంతో పాటు ఆలపించిన గీతంలోనూ ద్రావిడ పదం కనిపించలేదు.. వినిపించలేదు. అయితే, గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే ద్రావిడ పదం లేకుండా మాట్లాడారని.. గేయంలోనూ ద్రావిడ పదం తొలగించారని మండిపడ్డారు. గవర్నర్ దాన్ని ప్రోత్సహించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే కల్పించుకొని గవర్నర్‌ను రీకాల్ చేయాలన్నారు. అలాగే, దూరదర్శన్ ఉత్సవం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. తమిళనాడు హిందీయేతర



రాష్ట్రమని.. హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో ఉత్సవాలను నిర్వహించడం కేంద్రం హిందీ రుద్దుడు ధోరణికి, పెత్తనానికి ప్రతీక అంటూ ధ్వజమెత్తారు. కార్యక్రమానికి వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం సైతం నిరసనలు చేపట్టింది. బహుళభాషాత్మక దేశంలో ఒకే భాషకు ఎక్కువ గౌరవం ఆపాదించడం అనుచితమనంటూ స్టాలిగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర భాషలను చిన్నచూపు చేసేందుకు ఇలాంటి చర్యలకు కేంద్రం దిగుతుందని.. హిందీకి పట్టం కట్టాలన్న ధోరణి కుదరదని.. దానికి బదులు రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషల మాసోత్సవం నిర్వహించడం సముచితంగా ఉంటుందంటూ చురకలం టించారు. అయితే, ద్రవిడ పదం లేకుండా చేయడం వెనుక గవర్నర్ తప్పిదం లేదని.. గీతాలాపనకు దిగిన వారి పొరపాటు ఏమీ లేదని రాజ్‌భవన్ వర్గాలు పేర్కొన్నాయి.

### మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు



విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. తాజాగా దేశీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు దాదాపు 30కిపైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపుల నేపథ్యంలో జెడ్డాకు వెళ్లాల్సిన మూడు ఇండిగో విమానాలను సౌదీ అరేబియా, ఖతార్ విమానాశ్రయాలకు మళ్లించారు. ఇండిగో, విస్తారా, ఎయిర్ ఇండియా విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. పది ఇండిగో విమానాలకు హెచ్చరికలు అందినట్లు ఎయిర్‌లైన్ ప్రతినిధి ఒకరు మంగళశారం తెలిపారు. బెంగళూరు – జెడ్డా (6E 77) విమానం దోహాకు, కోజికోడ్ – జెడ్డా (6E 65) విమానం రియాద్, ఢిల్లీ – జెడ్డా విమానం (6E 63) మదీనాకు మళ్లించారు. ఈ మూడు విమానాలను మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లించారు. వీటితో పాటు ఢిల్లీ – దమ్మాం, ఇస్తాంబుల్ – ముంబయి, ఇస్తాంబుల్ –ఢిల్లీ, మంగళూరు – ముంబయి, అహ్మదాబాద్ – జెడ్డా, హైదరాబాద్ – జెడ్డా, లక్నో నుంచి పుణే విమానాలకు బెదిరింపులు వచ్చాయని ప్రతినిధి పేర్కొన్నారు. బెదిరింపుల నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారని ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారా ప్రతినిధి మాట్లాడుతూ సోమవారం పలు విమానాలకు సోషల్ మీడియాలో భద్రతా బెదిరింపులు వచ్చాయని చెప్పారు. ఆయా బాంబు బెదిరింపుల్లో ఎలాంటి వాస్తవం లేదని తేలింది. వరుసగా బెదిరింపుల నేపథ్యంలో అటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ఇటు వియానయాన సంస్థలకు సైతం పెద్ద తలనొప్పిగా మారింది. బెదిరింపులను తీవ్రంగా పరిగణించనున్నట్లు పౌర విమానయానశాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను నో ఫ్లై జాబితాలో చేర్చనున్నారు. విమానాలను పేల్చివేస్తామని బెదిరించే వారిని కఠినంగా శిక్షించేలా ఎయిర్‌క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్స్‌లో మార్పులు చేసేందుకు సైతం యోచిస్తున్నారు.

### శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా



**కజాన్:** బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్దరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్దంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "రష్యా – ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది" అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. "మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది. కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి" అని పుతిన్‌తో మోదీ అన్నారు.

### నిర్మాణంలో ఉండగా కుప్పకూలిన బిల్డింగ్..

### శిథిలాల కింద పలువురు కూలీలు..!



కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలింది. భవనంలో కూలీలు పనిచేస్తుండగానే ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో పలువురు కూలీలు భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. బెంగళూరులోని హెూరమావు అగార ఏరియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భవనం కుప్పకూలిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు, స్థానిక అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల తొలగించి బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్థిక నిర్వహణ అ'ద్వితీయం'

-మొదటిపేజీ తరువాయి

ఒడిశా 0.669 మార్కులతో తొలి స్థానంలో నిలిచింది. గడిచిన పదేండ్లలో తెలంగాణలో చేపట్టినన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులు మరే ఇతర రాష్ట్రంలోనూ చేపట్టలేదు. ఒడిశా విషయానికొస్తే, గడిచిన పదేండ్లలో ఏ ఒక్క పెద్ద ప్రాజెక్టును కూడా ఆ రాష్ట్రం చేపట్టినట్టు రికార్డుల్లో లేదు. అయినప్పటికీ, ఆ రాష్ట్రం అప్పులు చేసింది. ఈ లెక్కన విశ్లేషిస్తే రుణాల నిర్వహణ సూచీలో తెలంగాణే మొదటి ర్యాంకులో ఉన్నట్టు అర్థమవుతున్నది. పెద్దరాష్ట్రాలుగా చెప్పుకొనే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లు ఈ జాబితాలో వరుసగా 8, 9, 10వ స్థానానికి పరిమితంకావడం గమనార్హం.

**వనరుల వినియోగం, రాబడిలోనూ రారాజే**

రెవెన్యూ రాబడులు, వ్యయాలు, ఆర్థిక లోటు, అప్పులతో పాటు అంతగా ప్రాధాన్యంలేని ప్రాజెక్టులపై ఖర్చులను తగ్గించుకొని రాష్ట్రాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతూ అందుబాటులో ఉన్న అన్ని వనరులను పక్కాప్రణాళికతో వినియోగించుకొనే రాష్ట్రాల జాబితాలోనూ తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఈపీడబ్ల్యూ సూచీ ప్రకారం ఈ అంశంలో తెలంగాణ 0.813 మార్కులతో రెండోస్థానంలో ఉండగా, 0.970 మార్కులతో గోవా తొలిస్థానంలో నిలిచింది. వనరుల వినియోగంలో పర్యాటకం కూడా వస్తుంది. గోవా మొత్తం జనాభా 15 లక్షలుగా ఉంటే, ఏటా ఈ రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు 80 లక్షల మందివరకూ ఉంటారు. దీన్నిబట్టి విశ్లేషిస్తే, పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయం వల్లనే గోవా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిందని అర్థం చేసుకోవచ్చు. లేకపోతే, ఈ సూచీలోనూ తెలంగాణ మొదటి స్థానాన్ని ఆక్రమించేది. కేసీఆర్ హయాంలో రాష్ట్రానిక రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయకున్నా.. స్వశక్తితో నిధులను సమకూర్చుకొన్నది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23ఆర్థిక సంవత్సరం వరకు తెలంగాణలో సొంత పన్నుల వార్షిక సగటు వృద్ధిరేటు 12 శాతం కంటే ఎక్కువగానే నమోదైంది. ఇది దేశంలోని ఇతర పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికం. తక్కువ సమయంలో ఎక్కువ వృద్ధిరేటు నమోదు చేసిన రాష్ట్రంగా కూడా తెలంగాణ రికార్డు సృష్టించింది. పదేండ్ల వ్యవధిలో బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని ఎక్కువగా ఖర్చు చేసిన రాష్ట్రంగా కూడా తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. గడిచిన పదేండ్లలో ఏడేండ్లూ మిగులు బడ్జెట్‌నే నమోదు చేసింది. వ్యవసాయరంగంలో మౌలిక వసతుల కల్పన, 24 గంటల తాగునీరు, నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసిన రాష్ట్రంగానూ తెలంగాణ కొత్త రికార్డులను సృష్టించింది. పరిశ్రమల స్థాపన, ఐటీ ఎగుమతులు, ఉద్యోగకల్పన.. ఇలా దాదాపు డజను రంగాల్లో తెలంగాణ మిగతా రాష్ట్రాల కంటే ఎంతో పురోగతి సాధించింది.

**ఏమిటీ నివేదిక?**

2014 నుంచి 2023కు గానూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితులు, అప్పులు, ప్రభుత్వాల వ్యయ నియంత్రణ చర్యలు, అభివృద్ధి పనులు ఇలా పలు అంశాలు ఏవిధంగా ఉన్నాయన్న వాటిపై ఆర్థిక నిపుణులు గోవింద్ భట్టాచార్య, మేఘనా అగర్వాల్ నేతృత్వంలోని బృందంతో ఈపీడబ్ల్యూ సంపాదకీయవర్గం సమగ్ర సర్వే నిర్వహించింది. అలా సేకరించిన పలు విషయాలను 'పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ బై ఇండియన్ స్టేట్స్' సూచీ పేరిట ఈ నెల 19న ఓ నివేదిక వెలువరించింది. ఇందులో రెండు ప్రధాన అంశాలైన రుణాలు, వనరులపై నిపుణులు దృష్టిసారించారు. ఆ రెండింట్లోనూ తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం గమనార్హం.

**నివేదికలోని కీలక విషయాలు సంక్షిప్తంగా**

నివేదిక పేరు: రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ సూచీ

కాలవ్యవధి: 2014-2023

సర్వే సంస్థ: ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ (ఈపీడబ్ల్యూ)

అధ్యయనకారులు: గోవింద్ భట్టాచార్య, మేఘనా అగర్వాల్ బృందం

పరిగణలోకి తీసుకొన్న అంశాలు: రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, అప్పులు, వ్యయ నియంత్రణ చర్యలు, అభివృద్ధి పనులు

అప్పుల నిర్వహణలో తెలంగాణ ర్యాంక్ 2 (0.595 మార్కులు)

వనరుల నిర్వహణలో తెలంగాణ ర్యాంక్ 2 (0.813 మార్కులు)

# ప్యాడీ నంబర్ 1 తెలంగాణ



**హైదరాబాద్ :** గత సంవత్సరం (2023-24) ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1గా నిలిచింది. వానకాలం, యాసంగి సీజన్లలో కలిపి 168 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసిన తెలంగాణ దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిచింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి ధాన్యం ఉత్పత్తి తుది అంచనాలను కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఇటీవల విడుదల చేసింది. తెలంగాణ అత్యధికంగా 168.74 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి తొలి స్థానంలో నిలిచినట్టు వెల్లడించింది. 159.9 లక్షల టన్నులతో యూపీ రెండో స్థానంలో, 156.87 లక్షల టన్నులతో పశ్చిమబెంగాల్ మూడో స్థానంలో నిలిచాయి. పంజాబ్ 143.56 లక్షల టన్నులతో నాలుగో స్థానంలో నిలవగా, 97.03 లక్షల టన్నులతో ఛత్తీస్‌గఢ్ ఐదో స్థానంలో నిలిచినట్టు వెల్లడించింది. అయితే, తెలంగాణలో కేంద్రం వెల్లడించిన 168.74 లక్షల టన్నులకు మించి ధాన్యం ఉత్పత్తి అయినట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ వర్గాలు తెలిపాయి. నిరుడు రాష్ట్రంలో వానకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, యాసంగిలో 50.69 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ విధంగా నిరుడు మొత్తం మీద రెండు సీజన్లలో కలిపి 1.15 కోట్ల ఎకరాల్లో వరి సాగైంది. సగటున ఎకరాకు 22 క్వింటాళ్ల చొప్పున ధాన్యం ఉత్పత్తిని అంచనా వేసినా, 2.53 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని నిపుణులు చెప్తున్నారు. కేంద్రం వెల్లడించిన అంచనాల కంటే ఇది 85 లక్షల టన్నులు అధికం. ఈ లెక్కన తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో దేశంలో మరే రాష్ట్రానికి అందనంత ఎత్తులో ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఐదేండ్లు.. వరి రికార్డుల గురి**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ అమలు చేసిన వ్యవసాయ, రైతు సంక్షేమ పథకాలు నేడు తెలంగాణను దేశ వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలిపాయి. కేసీఆర్ అవలంబించిన వ్యవసాయరంగ అనుకూల విధానాలతో గడిచిన ఐదేండ్లుగా తెలంగాణ రాష్ట్రం వరి సాగులో దూసుకెళ్తున్నది. ఒక ఏడాదికి మించి మరో ఏడాది సాగు పెరుగుతూ పోయింది. తెలంగాణ ఏర్పాటైన తొలినాళ్లలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఇప్పుడు 1.21 కోట్ల ఎకరాలకు పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన నాటినుంచి తెలంగాణ రాష్ట్రం పంటల సాగులో వెనక్కి తిరిగి చూసుకునే పరిస్థితి రాలేదు. 2019-20 నుంచి వరి సాగులో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2018-19 వరకు ఏనాడూ 50 లక్షల ఎకరాలు దాటని వరి సాగు విస్తీర్ణం 2019-20లో తొలిసారిగా 80 లక్షల ఎకరాలకు ఎగబాకింది. ఆ తర్వాత 2020-21లో 1.06 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఆ తరువాత వరిపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షల కారణంగా 2021-22లో కాస్త తగ్గి 98 లక్షల్లో ఎకరాల్లో సాగు అయింది. అయితే, ఆ మరుసటి ఏడాది 2022-23లో ఉమ్మడి ఏపీ, తెలంగాణలో ఎప్పుడూ సాగుకాని రీతిలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల ఎకరాల్లో వరి సాగైంది. నిరుడు 2023-24లో 1.15 కోట్ల ఎకరాల్లో సాగైంది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం వరి సాగు విషయంలో రికార్డులపై రికార్డులు నెలకొల్పుతూ దేశానికి ఆదర్శంగా నిలిచింది.

**ధాన్యం కొనుగోళ్లలోనూ తగ్గేదేలే**

రైతులు వరి సాగులో రికార్డులు బద్దలు కొడుతుంటే.. నాటి కేసీఆర్ సర్కారు ధాన్యం కొనుగోళ్లలోనూ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. 'ఎంత పండిస్తారో పండించండి.. పంట మొత్తం కొంటాం..' అనే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ఊరూరా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో 24 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు 1.30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర ఏర్పాటు తొలి నాళ్లతో పోల్చితే ధాన్యం కొనుగోళ్లు ఐదు రెట్లు పెరగడం గమనార్హం. రైతులు పెద్ద మొత్తంలో ధాన్యం పండించినప్పటికీ, వారి ఎలాంటి ఇబ్బంది రాకుండా మద్దతు ధరకు కొనుగోలు చేసింది. రైతులకు ఆర్థిక భరోసా కల్పించింది.

**కేసీఆర్ సంకల్పం%% అన్నపూర్ణగా రాష్ట్రం**


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచింది. రాష్ట్ర ఏర్పాటు సమయంలో అస్తవ్యస్తంగా, అత్యంత దయనీయంగా ఉన్న తెలంగాణ వ్యవసాయ రంగాన్ని కేసీఆర్ గాడిలో పెట్టారు. వ్యవసాయరంగానికి, రైతులకు ప్రధాన ప్రతిబంధకాలైన సాగునీళ్లు, కరెంట్, పెట్టుబడి గోసను తీర్చడంపై దృష్టి పెట్టారు. దేశంలో మరెక్కడా లేని విధంగా 24 గంటలపాటు వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్తుకు శ్రీకారం చుట్టారు. రైతులకు పెట్టుబడి గోస తీర్చేందుకు రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టి ఎకరాకు రూ.10 వేలు అందజేశారు. సాగునీళ్ల గోస తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. ఈ విధంగా సాగుకు ఎదురయ్యే ప్రధాన సమస్యలను తీర్చడంతో తెలంగాణలో వ్యవసాయరంగానికి ఢోకా లేకుండా పోయింది. ఏటేటా పంటల సాగు పెరిగింది. అతి కొద్ది సమయంలోనే తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచి అన్నపూర్ణగా ఎదిగింది.

# బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు.

**మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలి:**



మంత్రి పొన్నం ప్రభాకర్

భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. గూగుల్ మ్యాపుల్లోనే కేటీఆర్ అధ్యయనం చేయకుండా ఫారిన్ టూర్‌లు ఎందుకు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు.

**బీఆర్ఎస్ నేతలకు అడ్డొస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారు: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఏబీఎన్‌తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి.. గురుకులాలను బాగు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్



మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయపడటం దురదృష్టకరమని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని.. ప్రభుత్వ పట్టింపు లేనితనం పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణమయ్యాయని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయని మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## తీవ్ర తుఫానుగా వాయుగుండం..

-మొదటిపేజీ తరువాయి

వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## ఎన్ఐసీకి చేతికి ధరణి పోర్టల్

మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది ఎన్ఐసీ. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతల ను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికా రులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకే తిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం - తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రంగంలోకి సైబర్ కమాండోలు...

**హైదరాబాద్ :** తెలంగాణలో రూ.759 కోట్లు, మహారాష్ట్రలో రూ.990 కోట్లు, ఉత్తరప్రదేశ్లో 721 కోట్లు, తమిళనాడులో 662 కోట్లు, గుజరాత్లో 650 కోట్లు.. ఇదీ రాష్ట్రాలవారీగా సైబర్ నేరగాళ్లు ఏడాది కాలంలో కొల్లగొట్టిన సొత్తు విలువ. సైబర్ నేరాలపై 2023లో 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌కు దేశవ్యాప్తంగా 11, 28,265 ఫిర్యాదులు వచ్చాయి. ఆయా బాధితులు మొత్తం రూ.7,488.6 కోట్లు కోల్పోయారు. ఈ సైబర్ ముఠాల ఎత్తుల్ని చిత్తు చేసేందుకు కేంద్ర హోంశాఖ సైబర్ కమాండోలను రంగంలోకి దించబోతోంది. శిక్షణ పూర్తి చేసుకుని త్వరలో రంగంలోకి దిగబోతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యల్లో సైబర్ నేరాలు ఒకటి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అయితే ప్రస్తుతం వీటిపై ఉక్కుపాదం మోపేందుకు సైబర్ కమాండోలను కేంద్రం సిద్ధం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పోలీసులను సైబర్ కమాండోలుగా తీర్చదిద్దబోతోంది. వచ్చే ఐదేళ్లలో సుమారు 5,000 మందిని రంగంలోకి దించాలని కేంద్ర హోంశాఖ లక్ష్యంగా పెట్టుకొంది. ఈ బాధ్యతను ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)కి అప్పగించింది. ఈ క్రమంలోనే తొలి విడతగా 346 మందిని ఎంపిక చేసింది. ముందుగా రాష్ట్రాల పోలీసులతోపాటు కేంద్ర పోలీస్ సంస్థలు, కేంద్ర పారామిలిటరీ బలగాల నుంచి 2023 అక్టోబరు 5న నామినేషన్లను ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా 1,128 దరఖాస్తులు రాగా?.ఈ ఏడాది ఫిబ్రవరి 24న 32 కేంద్రాల్లో శారీరక సామర్థ్య, రాతపరీక్షలు నిర్వహించారు. వీటిలో 747 మంది ఎంపిక కాగా?.వారిలో 346 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. ఈ సైబర్ కమాండోలకు ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి.. సైబర్ నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, ఛేదన తదితర అంశాల్లో మెరికలుగా తీర్చిదిద్దనున్నారు. సైబర్ కమాండోలుగా ఎంపికైన వారికి ఐఐటీ నిపుణుల పర్యవేక్షణలో పాఠాలు చెప్పించబోతున్నారు. జాయింట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సమన్వయ), సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్(సీఎఫ్ఎంసీ) తదితర కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తారు. హైదరాబాద్లోని సర్దార్ వల్లభ్బాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీతోపాటు కాన్పూర్, కొట్టాయం, నయా రాయ్పూర్ ఐఐటీలు, గాంధీనగర్ రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీ(ఆర్ఆర్‌యై). ఢిల్లీ, గోవా, గాంధీనగర్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలు, పుణె డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ టెక్నాలజీ(డీఐఏటీ) తదితర ప్రఖ్యాత సంస్థల్లో తర్ఫీదు ఇస్తారు. ఆరు నెలల అనంతరం కమాండోలు విధుల్లోకి చేరనున్నారు. వీరు సొంత రాష్ట్రాల్లో ఐదేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ శిక్షణ కోసం తెలంగాణ నుంచి వరంగల్ పోలీస్ కమిషనరేట్లో డిప్యూటీ అనలిటికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత కుమార్ ఎంపికయ్యారు. బీటెక్ సీఎస్ఈ చదివిన ప్రశాంత్ కుమార్‌కు సాంకేతికతపై పట్టు ఉండటంతో కానిస్టేబుల్‌గా ముందు నుంచీ సైబర్ నేరాల విభాగంలోనే ఉన్నారు.

# వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారము కల్లెక్ట్రేట్ సమావేశము హాలు నందు వానా కాలం 2024 - 25 దాన్యం కొనుగోళ్ల పై సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ %-%ఎ రకానికి రూ 2320 /- సాదారణ రకానికి రూ .2300 /- మరియు సన్న రకానికి అదనంగా రూ 500 /- చెల్లించడం జరుగుతుందని, కొనుగోళ్ళు కేంద్రాల వారు సన్న రకం ధాన్యం గుర్తించడంలో ఎ ఇ ఓ , ఎ ఓ వ్యవసాయ అధికారుల సహకారము తెసుకోవాలని అన్నారు. కొనుగొలు కేంద్రాల యందు సన్న ధాన్యం, , దొడ్డు దాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, . కొనుగోలు కేంద్రం లో సన్న దాన్యం నింపు గొనె సంచులకు ఎర్ర దారం తో కుట్టి వేయాలని, "%ూ% " అనే అక్షరం ముద్రించాలని ,దొడ్డు దాన్యం నింపు గొనె సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న దాన్యం దొడ్డు దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలనీ , జిల్లా లో మొత్తం 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 18 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రం లో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. . ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ , రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలని అన్నారు. ఈ సందర్బంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏ విదంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. సమావేశంలో ,అదనపు కలెక్టర్ లింగ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి సి ఎస్ ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, మార్కెట్టింగ్ అధికారి సారంగా పాని , డి సి ఓ నాగ లింగాచారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , ఐ కే పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు



బీఆర్ఎస్‌కు గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రమే ఊరట లభించింది. గ్రేటర్లో అధికార కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యమే లభించలేదు. బీజేపీ సైతం గోషామహల్ సీటుతోనే సరిపెట్టుకుంది. ఎంఐఎం గెలుపొందిన స్థానాలు మినహా అన్నీ బీఆర్ఎస్ సొంతం చేసుకుంది. తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అకాల మరణంతో కంటోన్మెంట్ సెగ్మెంటుకి జరిగిన బైపోల్స్‌లో కాంగ్రెస్ ఖాతా తెరిచి బీఆర్ఎస్ సిట్టింగు సీటుని గల్లంతు చేసింది. అప్పటికే ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి దానం నాగేందర్ కాంగ్రెస్ పంచకు చేరారు. మరికొందురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ని వీడడానికి రెడీగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తాను పార్టీ మారలేదని బహిరింగ ప్రకటన చేసినా.. ఆయన పార్టీ మారిపోయారని గులాబీ నేతలే రచ్చ చేస్తున్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య గ్రేటర్లో పార్టీ పట్టు నిలుపుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా తయారైంది.. ఆ క్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తమ ఉనికి కోసం పాకులాడుతున్న గులాబీ పెద్దలకు మూసీ, హైడ్రా అంశాలు అయాచిత వరాలుగా మారాయి.మూసి అంశాన్నే బేస్ చేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేయాలని చూస్తుంది. హైదరాబాద్ శ్రేయస్సు, భవిష్యత్తు అవసరాల కోసం మూసీ ప్రక్షాళన జరగాలని కాంగ్రెస్ సర్కారు పట్టుదలతో ఉంది. అయితే అది ప్రక్షాళన కాదు మూసీ సుందరీకరణ అంటూ, ప్రభుత్వ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసమే ఇదంతా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. అయితే మూసి రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయింది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే.. ఆ విషయాన్ని తెరమరుగు చేసే విధంగా మూసీ బాధితులకు అండగా నిలుస్తామంటూ గులాబీ నేతలు హడావుడి మొదలుపెట్టారు.ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతంలో బాధితుల పరామర్శ పేరుతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు మూసీ అంశాన్ని రగిలిస్తూనే ఉండాలని . మూసీ పరివాహక ప్రాంత నియోజకవర్గ ఎమ్మెల్యేలు రోజుకొకరు ఆ ప్రాంతాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై గ్రేటర్ పరిధిలో భారీ బహిరంగసభ పెట్టేందుకు ప్లాన్ చేస్తుంది గులాబీ పార్టీ.మరోవైపు బీజేపీ కూడా మూసీ అంశంతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తుంది . ఈ నెల 23, 24న మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకంగా ఎంపీ, ఎమ్మెల్యేలతో మూసి పరీవాహక ప్రాంతాలలో పర్యటిస్తామని, అలాగే 25 న పెద్ద ఎత్తున ధర్నా చేయబోతున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతాల్లో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ వంటి ముఖ్యనేతలందరూ పర్యటిస్తున్నారు.గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రెండో స్థానాన్ని దక్కించుకున్న బీజేపీ.. ఈసారి మేయర్ పీఠం సాధించేలా పావులు కదుపుతుంది. అందులో భాగంగానే మూసీ అజెండాగా ప్రజల్లోకి వెళ్లుతూ.. మేజార్టీ స్థానాలను సాధించాలనే లక్ష్యంతో కార్యచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. మొత్తానికి గ్రేటర్ ఎన్నికల పుణ్యమా అని మూసీ వ్యవహారమే అన్ని పార్టీలకు పొలిటికల్ అజెండాగా మారిందిప్పుడు.

# గ్రూప్-1 అభ్యర్థులకు బెయిల్ మంజూరు: కోర్టులో న్యాయవాది జక్కుల లక్ష్మణ్ కీలక వాదనలు




**(శుభ తెలంగాణ/నాంపల్లి)** చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన గ్రూప్-1 అభ్యర్థులకు నాంపల్లి 5వ ప్రత్యేక జుడీసియల్ మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఈ అభ్యర్థుల తరఫున ప్రముఖ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ వాదనలు వినిపించారు.ఆయన వాదనలను పరిశీలించిన కోర్టు, అనుములపురి జనార్ధన్,నేనవత్ రవి రాథోడ్, ఎల్.సురేష్,మరియు ఎమ్.దామోదర్ రెడ్డి లకు బెయిల్ మంజూరు చేస్తూ, ఒక్కొక్కరికి ఐదు వందలు జమానంగా ఇవ్వాలని ఆదేశించింది. జక్కుల లక్ష్మణ్ వాదనల ప్రకారం, పోలీసులు ఈ అభ్యర్థులపై నమోదు చేసిన సీపీ ఆక్ట్ 70బీ , 71సీపీ ఆక్ట్ మరియు 21/76 సీపీ ఆక్ట్ కేసులు వారికి వర్తించవని ఆయన స్పష్టం చేశారు.పోలీసులు నమోదు చేసిన ఈ కేసులు చట్టపరంగా అభ్యర్థులపై వర్తించబోవని, ఈ కేసుల్లో కచ్చితమైన ఆధారాలు లేకుండా అభ్యర్థులను అరెస్టు చేశారని కోర్టుకు వివరించారు. అలాగే న్యాయవాది జక్కుల లక్ష్మణ్ కోర్టు దృష్టికి తీసుకువచ్చిన మరో ముఖ్యమైన అంశం,జీవో 29 అమలు వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు అన్యాయం ఎదుర్కొంటున్నారని,ఈ జీవో వల్ల వారికి విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో తగ్గుదల వస్తోందని వివరించారు.జీవో 29ని సమీక్షించకుండా,దీనిని అమలు చేయడం వల్ల అసమానతలు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని పేర్కొన్నారు. జక్కుల లక్ష్మణ్ వాదనలు,జీవో 29పై ప్రస్తావనలు మరియు అభ్యర్థులపై నమోదైన కేసుల చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తారు.దీనిపై కోర్టు సుదీర్ఘంగా వాదనలు విన్నాక,అభ్యర్థులకు నిర్దిష్టమైన రక్షణ అవసరమని నిర్ణయించింది.కోర్టు జీవో 29లో ఉన్న లోపాలను పరిగణనలోకి తీసుకుని,బెయిలు మంజూరు చేసింది.

## శంకర్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా గండిచర్ల గోవర్ధన్ రెడ్డి......



**చేవెళ్ల, శుభ తెలంగాణ:** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా గండి చర్ల గోవర్ధన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియమించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి స్వగృహము లో గోవర్ధన్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు బాగా కృషి చేయాలని కోరారు. శంకర్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనపై నమ్మకంతో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మాణిక్ రెడ్డి ,శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, నాయకులు మహేందర్ రెడ్డి, మన్నే లింగం ముదిరాజ్, పలు గ్రామాల నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పెండింగ్ కరువు భత్యంలను విడుదల చేయాలి...

**-టీ పి యూ ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తగాడి అంజిరెడ్డి**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** పెండింగ్ కరువు భత్యంలను విడుదల చేయాలని కొత్త వేతన సవరణ చేయాలి అని పెండింగ్ బిల్లులు తక్షణమే పరిష్కారం చూపాలి అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు వారి వారి పాఠశాల లో నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా టీ పి యూ ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరా ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్ష కి సిద్ధం అవుతున్నట్టు తెలిపారు. మొదటగా పాఠశాలలో నల్ల బ్యాడ్జ్ లతో నిరసన, అనంతరం ఈ నెల 28 న మండల తహసీల్దార్ లకి వినతి పత్రం సమర్పించుట, అదేవిదంగా నవంబర్ 5న జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ లవద్ద ధర్నా చెప్పటడం జరుగుతుంది అని, అంత లోపు ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే నవంబర్ 23 న చలో ఇందిరా పార్క్ లో ధర్మగ్రహ దీక్ష చేస్తాం అని అన్నారు. ఎన్నో ఆశలు తో ఏర్పాటు అయినా కొత్త ప్రభుత్వం వారి మేనిఫెస్టో లో చెప్పినట్టు డి ఏ, పి ఆర్ సి, పెండింగ్ బిల్లు లు పరిష్కారం అవుతాయి అని రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఉపాధ్యాయులు ఎదురుచూస్తూ ఉన్నారని, గత ప్రభుత్వం గాయాలు మన్పించే విధంగా కొత్త ప్రభుత్వం లో ఉంటాయి అనుకున్న ఉపాధ్యాయులకి నిరాశ మిగులుతుంది. ప్రభుత్వం వెంటనే అన్ని రకాల ఆర్థిక పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి, రాష్ట్ర బాధ్యులు జాకా వెంకటేశం, మండల కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాట రాయుడ్ల పై పోలీసుల దాడి...!



**వికారాబాద్, శుభ తెలంగాణ:** వికారాబాద్ పోలీస్ స్టేషన్, టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు వికారాబాద్ టౌన్ పీఎస్ పరిధిలోని కొంపల్లి గ్రామం లో ఒక ఫామ్‌హౌస్ లో పేకాట ఆడుతున్న 07 మంది సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకోని వారి నుండి 19,250 రూపాయలు,6మొబైల్ ఫోన్లు, 1కారు మరియు 2 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని వారి పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

## బ్రతికుండగానే డెత్ సర్టిఫికేట్ 6 ఎకరాల భూమి స్వాహా

తాను బ్రతికుండగానే డెత్ సర్టిఫికెట్ సృష్టించి తన భూమిని ఆన్లైన్లో ఎక్కించుకున్నారని యర్రగుంట్లకు చెందిన భూమి రెడ్డి చిన్ననాగిరెడ్డి అనే వృద్ధుడు వాపోయాడు. యర్రగుంట్లలో ఆయన తన గోడును విలేకరులకు తెలుపుతూ. ముద్దనూరు మండలం చిన్న దుద్యాల గ్రామంలో తనకున్న 6 ఎకరాల భూమి నీ ముద్దునూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రైటర్ గా పనిచేస్తున్న బో రెడ్డి శివశంకర్ రెడ్డి తాను మరణించినట్లు తప్పుడు ధృవీకరణ పత్రాన్ని సృష్టించి తన పేరు మీద ఉన్న భూమిని ఆన్లైన్లో శివశంకర్ రెడ్డి తన పేరు మీదికి మార్చుకున్నాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. మండల తహసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ శివ శంకర్ రెడ్డి పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు తిప్పుకుంటున్నారని ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## శబరిమల యాత్ర రూ.11,475ఐఆర్సీటీసీ

**సికింద్రాబాద్ :** శబరిమల దివ్యక్షేత్రాన్ని దర్శించు కోవాలనుకొనే యాత్రికులకు ఐఆర్సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. సికింద్రాబాద్ నుంచి శబరిమల కు ప్రత్యేక భారత్ గౌరవ్ టూరిస్టు రైలును నవంబర్ 16 నుంచి 20 వరకు నడపాలని నిర్ణయించింది. టికెట్ ధరలు రూ.11,475 నుంచి ప్రారంభమవుతాయి. భోజనాలు అన్ని రైల్వే సిబ్బందే చూసుకుంటారు.అలాగే ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుంది.

# మీకూ, మీ కాంగ్రెస్ పార్టీకో దండం

## అనుచరుడి హత్య నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

**కరీంనగర్, శుభ తెలంగాణ :** జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డిని దారుణంగా హత్య చేశారు. కారుతో వెనుక నుంచి ఢీ కొట్టి, సంతోష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశారు. రక్తం మడుగులో ఉన్న గంగారెడ్డి ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు. పాతకక్షలతోనే హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలుమార్లు సంతోష్‌పై పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు కుటుంబసభ్యులు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. మరోవైపు గంగారెడ్డి హత్యకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి హత్యకు పాల్పడిన నిందితుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై నిరసన చేపట్టడంతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల తీరుపై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నేతలకే రక్షణ కరువైందని ఆరోపించారు.ఈ ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మీకూ, కాంగ్రెస్‌కో దండం అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో ఘాటుగా వ్యాఖ్యానించారు.. అవమానించారు, మానసికంగా వేధించారు.. అయినా భరించామన్నారు. కనీసం మమ్మల్ని



బతకనివ్వరా అంటూ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. స్వచ్ఛంద సంస్థ పెట్టుకొని ప్రజలకు సేవ చేస్తా.. ఇక ఉండలేనంటూ ఆవేదన వ్యక్తంచేశారు. భౌతికంగా నిర్మూలిస్తుంటే పార్టీలో ఎందుకుండాలంటూ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.జాబితాపూర్‌లో కాంగ్రెస్ నేత హత్య.. వెనుక రాజకీయ కక్ష్యలే కారణం అని తెలుస్తోంది. అలాగే సంతోష్ అనే వ్యక్తి గంజాయి మత్తులో హత్య చేసినట్లు సమాచారం. సంతోష్ అనే వ్యక్తి గతంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలో ఇష్టమొచ్చినట్టు తీరు వ్యవహరించడంతో.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి సంతోష్‌ని మందలించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కక్ష్య పెట్టుకుని సంతోష్ రెడ్డి గంగారెడ్డిని హత్య చేసినట్లు సమాచారం అందుతోంది.అయితే పలుమార్లు కూడా సంతోష్ రెడ్డిపై పోలీసులకు సమాచారం అందించిన పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు, ఇతర నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మొత్తానికి అయితే కాంగ్రెస్ నేత హత్యకు సంబధించి రాజకీయ కక్ష్య, దీంతో పాటు గ్రామంలో నెలకొన్న విభేదాలే కారణం అని తెలుస్తోంది. సంతోష్ రెడ్డి అనే వ్యక్తిపై దాదాపు 20 కేసుల వరకు ఉన్నాయి. అతనికి ఎస్సైతోను సత్సం బంధాలు ఉన్నాయని గ్రామస్థులు, రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ నేత దారుణ హత్యపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తన తమ్ముడిలాంటి మంచి వ్యక్తిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై కూడా తీవ్రంగా మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే జగిత్యాలలో బీఆర్ఎస్ రాజ్యమేలుతుందా..? అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అసలు ఇక్కడ కాంగ్రెస్ ఉందా..? బీఆర్ఎస్ ఉందా అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నాయకుల్ని ఇంత దారుణంగా హత్య చేసిన తర్వాత అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా.. లేవా.. అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ జగిత్యాల రహదారిపై నిరసనలు వ్యక్తం చేశారు. పోలీసులు అక్రమ దందా వల్లనే కాంగ్రెస్ నాయకుడు హత్యకు గురైనట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాబితాపూర్ గ్రామంతో పాటు జగిత్యాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు

## భారీగా పలు రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు

**హుస్నాబాద్ , శుభ తెలంగాణ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ రోడ్లు వంతెన నిర్మాణం కోసం పంచాయతీరాజ్ సీ ఆర్ ఆర్ గ్రాంట్స్ నుండీ 1149.00 లక్షలు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.. హుస్నాబాద్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం ఇంత పెద్ద నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో కోహెడ నుండి తంగలపల్లి (వయ కురెళ్ళ) వరకు 1.10 కిమి బిటి రోడ్డు కోసం 155.00 లక్షలు, కోహెడ మండలం తంగలపల్లి నుండి శ్రీరాములపల్లి పీఢబ్ల్యూ రోడ్డు వరకు ( వయ కోహెడ మండలం సోమరంపల్లి) వరకు 1.60 కిమీ బిటి రోడ్డు నిర్మాణం కోసం 150.00 లక్షలు, హుస్నాబాద్ మండలం పందిల్ల స్టేజి ఆర్ ఎఫ్ సిద్దిపేట పీఢబ్ల్యూ డీ రోడ్డు నుండి పొట్లపల్లి వరకు ఉన్న సింగిల్ లైన్ రోడ్డు నుండి 5.50 కిమీ డబుల్ లైన్ రోడ్డు విస్తరణ కోసం 395.00 లక్షలు, అక్కన్నపేట మండలం సంజీవయ్య కాలని లో ఆర్ అండ్ బీ రోడ్డు 1.25 కిమి కోసం 140.00 లక్షలు, అక్కన్నపేట మండలం ఆర్ ఎఫ్, పీఢబ్ల్యూ డీ రోడ్డులో సీడీ వర్క్స్ కోసం చౌటపల్లి మీదుగా మల్లంపల్లి వరకు 100.00 లక్షలు, అక్కన్నపేట మండలం జడ్పీ రోడ్డు నుండి పరికబండ వరకు 0.50 కిమీ కోసం 60.00 లక్షలు, తోటపల్లి నుండి పుసవర్లపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం 149.00 లక్షలు, హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీగా రోడ్ల నిర్మాణం వంతెన కోసం నిధుల విడుదల కు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలి

## బ్యాలెట్ తోనే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

**మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్**

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** బ్యాలెట్ పేపర్ తో ఎన్నికల నిర్వహించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో దూసుకుపోతున్న అమెరికా వంటి అగ్ర రాజ్యాలు సైతం వారి ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు. దేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఆందోళన గురిచేస్తుందని అన్నారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలతో పాటు దేశంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న ఎన్నికలపై ప్రజలకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. మూసి ప్రక్షాళన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మంచిదేనని మేధావులు, ఆయా రంగాల నిపుణులతో విస్తృతంగా చర్చించి ముందుకు వెళితే బాగుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుండగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి నానాటికి దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకునే చంద్రబాబు తిరుపతి లడ్డు విషయంలో తప్పుగా మాట్లాడి ఆయన ఇమేజ్ ను తగ్గించుకున్నారని అన్నారు.

## శబరిమల యాత్ర రూ.11,475 ఐఆర్సీటీసీ

**సికింద్రాబాద్, శుభ తెలంగాణ :** శబరిమల దివ్యక్షేత్రాన్ని దర్శించు కోవాలనుకొనే యాత్రికులకు ఐఆర్సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. సికింద్రాబాద్ నుంచి శబరిమల కు ప్రత్యేక భారత్ గౌరవ్ టూరిస్టు రైలును నవంబర్ 16 నుంచి 20 వరకు నడపాలని నిర్ణయించింది. టికెట్ ధరలు రూ.11,475 నుంచి ప్రారంభమవుతాయి. భోజనాలు అన్ని రైల్వే సిబ్బందే చూసుకుంటారు.అలాగే ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుంది.

## నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**

**రాజన్న సిరిసిల్ల, శుభ తెలంగాణ :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీటీవీ ఇన్స్టాలేషన్ సాఫ్ట్ స్కిల్స్ బేసిక్ కంప్యూటర్ పై రెండు నెలల పాటు ఇవ్వనున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు, సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలను కునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతా యని, యువత ఖాళీగా ఉండకుండా తన



విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవో ఎస్, సంస్థ సహకారంతో రెండు నెలల ఉచిత వసతి భోజనం సదుపాయంతో సీసీటీవీ ఇన్స్టాలేషన్ సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 25 మందికి ఈ రోజు శిక్షణ ప్రారంభించడం జరిగిందని, రెండు నెలల పాటు ఇవ్వనున్న శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ అనంతరం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా స్వతహాగా పెట్టుకునేవారికి రుణాల కోసం సంబంధిత బ్యాంకుల సహాయంతో అనుసంధానం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, రూరల్ సి.ఐ మొగిలి, ఎన్జీవోఎస్ సంస్థ అధికారులు ఉన్నారు.


## ముత్యాలమ్మ ఆలయంలో కుంభాభిషేకం

**సికింద్రాబాద్, శుభ తెలంగాణ :** ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ విధ్వంసం నేపథ్యంలో విగ్రహ ప్రతిష్ఠ, శాంతి హోమాలు కుంభాభిషేకం జరిపించాలని వేద పండితులు సలహా ఇచ్చినట్లు మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహాన్ని పున ప్రతిష్టించిన అనంతరం కుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. విగ్రహ పున ప్రతిష్ట అనంతరం శివశక్తులు జోగినిలు పటాలు వేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు కుటుంబాల పరిస్థితి మెరుగవ్వాలంటే



శాస్త్రవేత్తంగా జరగాల్సిన కార్యక్రమాలు వెను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ విగ్రహం పునప్రతిష్టించి సాధారణ పరిస్థితులను తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.త్వరలోనే ఆలయంలో శాంతి హ్వామాలతో పాటు కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించాలన్న నిర్ణయం మంచిదని వేద పండితులు తెలిపారు.

## రబీకే రుణమాఫీ



**నిజామాబాద్, శుభ తెలంగాణ :** వానాకాలం సీజన్ పంట పెట్టుబడి సాయంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే సీజన్ రబీ నుంచే రైతు భరోసా ఇస్తామని చెప్పారు. ఈ ఖరీప్ సీజన్ కు పంట పెట్టుబడి సాయం ఉండదని ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు.రైతు భరోసా స్కీమ్ పై మంత్రి ఉపసంఘం ఏర్పాటు చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. సబ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే.. స్కీమ్ ను అమలు చేస్తామని ప్రకటించారు. అంటే ఈ సీజన్ కు రైతు భరోసా ఉండబోదని? వచ్చే సీజన్ రబీ నాటికి పంట పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. అర్హత ఉన్న రైతుకు ప్రతి ఎకరానికి రూ. 7500 చెల్లిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియలో ఇప్పటికే రైతులకు రుణమాఫీ కాగా...పలు సాంకేతిక కారణాలతో పలువురికి రుణమాఫీ నిలిచిపోయింది. రుణమాఫీ కాని వారి సమస్యలు పరిష్కరించి...అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు సాంకేతిక అడ్డంకులు తొలగించే పనిలో ఉన్నారు. మరో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వంలోని మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు.ఇదే విషయంపై ఇటీవలే మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 31 నాటికి రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్న, అర్హులైన వారందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రకటన చేశారు. నవంబర్ 1 నుంచి రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలున్న రైతుల రుణమాఫీపై ప్రక్రియ చేపడతామన్నారు. దీంతో రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు... ముందుగా పైన ఉన్న రుణాన్ని అక్టోబర్ 31లోపు క్లియర్ చేసుకోవాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నల్లగొండలో మాట్లాడిన మంత్రి?ఇప్పటి వరకూ 22 లక్షల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నగదు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి రేషన్ కార్డులు మిగిలిన 4 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. రూ.2 లక్షల పైన రుణాల మాఫీపై షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు.

## స్కూల్‌కు బాంబు బెదిరింపులు

**రంగారెడ్డి .:** దేశవ్యాప్తంగా బాంబు బెదిరింపు కాల్స్ రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఈ వ్యవహారం పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఒకప్పుడు హస్తినకే పరిమితమైన ఈ తరహా బెదిరింపులు, క్రమంగా మిగతా ప్రాంతాలకు వ్యాపిస్తోంది. కేంద్ర స్థాయి సంస్థలను టార్గెట్ చేసినట్టు కనిపిస్తోంది. లేటెస్ట్‌గా దేశవ్యాప్తంగా సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పాఠశాలల్లో తనిఖీలు ముమ్మరం చేశారు.
ఇందులో భాగంగా హైదరాబాద్ ఉదయం జవహర్‌నగర్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలల్లో మంగళవారం ఉదయం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. పాఠశాల పిల్లలను, సిబ్బంది క్షేమంగా వారి వారి ఇళ్లకు తరలించారు. అనంతరం తనిఖీలు ముమ్మరం చేసింది.స్కూల్ లోపలకు ఎవరినీ రాకుండా కట్టదిట్ట భద్రత చేశారు పోలీసులు. సీఆర్‌పీఎఫ్ అధికారులు, రాచకొండ సీపీ సుధీర్ బాబు, కుషాయిగూడ ఏసీపీ ఆయా ప్రాంతానికి చేరుకుని పరిశీంచారు. బాంబు బెదిరింపులు, మెయిల్స్ రావడంపై సామాన్యులు సైతం మండిపడుతున్నారు.కరెక్టుగా విధులు నిర్వహించకపోవడం వల్లే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. రెండు నెలల కిందట ఢిల్లీలో కూడా ఇలాంటి పరిస్థితి తలెత్తింది. స్కూల్, హాస్పటల్, ఎయిర్‌పోర్టులను వదల్లేదు ఆకతాయులు.మరోవైపు దేశవ్యాప్తంగా విమానాలకు తరచూ బాంబు బెదిరింపులు వస్తున్నాయి. సోమవారం రాత్రి కూడా 30 విమానాలకు బెదిరింపులు వచ్చినట్టు విమానయాన వర్గాలు చెబుతున్నాయి. ఇందులో దేశీయ, అంతర్జాతీయ విమానాలు ఉన్నాయి. దీంతో విమానాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయించి పంపిస్తున్నారు. గడిచిన వారంలో 120కి పైగానే విమానాల సంస్థలకు బాంబు బెదిరింపులు వచ్చాయి.

## సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, అధికారులు



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** మూసీ పునరుజ్జీవ పథకంలో భాగంగా తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారుల బృందం దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా సియోల్ లో చుంగేచాన్ తీరాన్ని, వ్యర్థాల నుంచి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్న కేంద్రాలను బృందం సందర్శించింది. ఒకప్పుడు మురికి కూపంలా ఉన్న చుంగేచాన్ ఉపనదిలో ఇప్పుడు శుభ్రమైన నీరు ప్రవహిస్తోంది. ఇదే తీరులో హైదరాబాద్ లోని మూసీని పునరుజ్జీవం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ ను తెలంగాణ ప్రతినిధుల బృందం సందర్శించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు కీలకంగా హన్ నది ఉంది. కాలుష్యానికి గురైన హన్ నదిని దక్షిణ కొనియా ప్రభుత్వం శుభ్రపరిచి పునరుద్ధరించింది. 494 కిలో మీటర్లు మేర ప్రవహిస్తున్న హన్ నది.. సియోల్ నగరంలో 40 కిలో మీటర్లు మేర ప్రవహిస్తుంది. నది ప్రక్షాళన తరువాత శుభ్రంగా మారింది. ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యటక ప్రదేశంగానూ హన్ నది మారింది. ఈ క్రమంలో సియోన్ లో పర్యటిస్తున్న తెలంగాణ ప్రతినిధుల బృందం హన్ నదిని సందర్శించారు.

## –శలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**కమిషనరేట్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం**

**పోలీస్ కమిషనర్ అభిషేక్**



**కరీంనగర్, శుభ తెలంగాణ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్థం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు, వజ్ర వాహనాలను మరియు కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు, ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్, అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ ,మాధవి, నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ ,శ్రీధర్ రెడ్డి, కుమార స్వామి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జూనోను అభినందించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో బంగారు పతకం సాధించిన పోలీస్ జాగిలం జూనో ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 19వ తారీకు వరకు



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లోజీవ్స్)ను కనిపెట్టే విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జిల్లా పోలీస్ జాగీలం జూనో ను ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో జూనో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.జూనో హ్యాండ్లర్ హుస్సేన్ ను కూడా ప్రశంసించారు.ఇదే విధంగా జాతీయస్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణను ఇప్పించాలని సూచించారు. బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు గాను జూనో కు ఆయన రివార్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఎస్సై శ్రీనివాస్ , తదితరులు , పాల్గొన్నారు.

# నిద్రపోయే ముందు వాటర్ తాగవచ్చా?



నీరు ప్రతి ఒక్కరికి జీవనాధారం. ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. డైలీ సరిపడా నీరు తాగడం వల్ల సగం అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చని నిపుణులు చెబుతుంటారు. నీరు తాగడం వల్ల జీవక్రియ ఆరోగ్యంగా ఉండటంతో పాటు శరీరంలోని భాగాలకు కూడా ఆక్సిజన్ సరిగ్గా లభిస్తుంది. ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే రోజంతా యాక్టివ్‌గా ఉండటంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. కానీ చాలా మంది పనిలో బిజీ అయిపోయి తక్కువగా వాటర్ తీసుకుంటారు. రోజులో ఏ సమయంలో అయిన నీరు తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. కొందరు రోజంతా వాటర్ ఎక్కువగా తాగకుండా నిద్రపోయే ముందు తాగుతుంటారు. అయితే నిదపోయే ముందు నీరు అధికంగా తాగడం అసలు ఆరోగ్యానికి మంచిదేనా? అనే సందేహంలో పడుతుంటారు. ఇంతకీ నిద్రపోయే ముందు నీరు తాగవచ్చా? తాగితే ఏమవుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్‌గా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఎవరైతే డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతున్నారో వారు నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల బాడీకి మంచి జరుగుతుంది. అలాగే నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల ఉదయం లేచిన వెంటనే శరీరంలోని వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. అంతే కాకుండా మలవిసర్జన కూడా ఫ్రీగా అవుతుంది. కొందరు ఎక్కువ ఒత్తిడికి, ఆందోళనకు గురవుతుంటారు. ఇలాంటి వారు నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల వీటి నుంచి విముక్తి పొందుతారు. అలాగే మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే చల్లని నీరు కంటే గోరువెచ్చని నీరు నిద్రపోయే ముందు తాగితే ఆరోగ్యానికి ఇంకా మంచిది. వేడి నీరు జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా ఉపయోగపడుతుంది. నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల ప్రయోజనాలే కాదు.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. పడుకునే ముందు అధికంగా నీరు తాగడం వల్ల ఎక్కువగా మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. దీంతో పదే పదే లేవడం వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. హాయిగా పడుకున్న తర్వాత నిద్రకు ఆటంకం కలిగితే మానసిక సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. దీంతో నిద్రలేమి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. నిద్ర సరిగ్గా లేకపోతే గుండె పోటు వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నిద్రకు ఆటంకం కలిగించే విధంగా అధికంగా నీరు తాగవద్దు. నిద్రపోయే గంట ముందు నీరు తాగితే మూత్ర విసర్జనకు అంత ఇబ్బంది ఉండదు. అయితే నిద్రపోయే ముందు గ్లాసు వరకు నీటిని తీసుకోవడం మంచిది. అవసరమైతే పండ్ల రసాలు వంటివి తాగితే ఇంకా ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. నిద్రపోయేటప్పుడు జ్యూస్ తాగడం వల్ల యంగ్ లుక్‌లో కనిపిస్తారు.

# పాలు, అరటి కలిపి తీసుకుంటున్నారా!

పాలు, అరటి పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని తప్పనిసరిగా డైలీ డైట్‌లో చేర్చుకోవాల్సిందే. డైలీ వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. ఎక్కువగా జిమ్‌కి వెళ్లే వాళ్లు తప్పకుండా అరటి పండ్లను తింటారు. పాలు కూడా ఆరోగ్యానికి మంచివని ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. పాలలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అలాగే అరటిలో కూడా పొటాషియం, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. నీరసం, అలసట అన్ని కూడా అరటి పండ్లు తినడం వల్ల పోతాయి.



డైలీ అరటి పండ్లను తినడం వల్ల బరువు కూడా పెరుగుతారు. అయితే పాలు, అరటి కలిపి తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని భావిస్తారు. రెండింట్లో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వేర్వేరుగా కాకుండా కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ప్రయోజనాలు ఉంటాయని అనుకుంటున్నారు. కానీ రెండు కలిపి తీసుకోవడం అనారోగ్య బారిన పడతారని నిపుణులు అంటున్నారు. మరి రెండు కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలు ఏంటో చూద్దాం. ఆరోగ్యానికి పాలు, అరటి పండ్లు చాలా మేలు చేస్తాయి. అయితే వీటిని కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది జిమ్‌కి వెళ్లేవారు.. పాలలో అరటి పండ్లు వేసుకుని, ఓట్స్ కలిపి తింటారు. లేదా బనానా మిల్క్ షేక్ చేసి తాగుతుంటారు. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులో ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉన్న కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి నష్టాలే ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. రెండు కలిసిన తర్వాత ఇందులోని పోషకాలు శరీరంలోకి వెళ్లాక వ్యతిరేక స్వభావంగా ఉంటాయని ఇవి ఆరోగ్యానికి హానికరమని చెబుతున్నారు. ఇలా రెండు కలిపి తీసుకుంటే అజీర్ణం, కడుపు నొప్పి వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా తాగడం వల్ల బరువు కూడా పెరుగుతారు. ఊబకాయం ఉన్నవారు అసలు ఈ రెండు కలిపి తాగడకూడదు. ముఖ్యంగా సైనసైటిస్‌తో బాధపడేవారు అసలు ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోకూడదు. ఇలా తీసుకుంటే శరీరంలో టాక్సిన్ ఉత్పత్తి అవుతుందని నిపుణులు అంటున్నారు. కొందరు ఇందులో కోడి గుడ్లు కూడా మిక్స్ చేస్తారు. కేక్ లేదా ఫిట్‌నెస్ పాటించేవారు ఇలా డైలీ తింటుంటారు. పాలు, అరటి కలిపి తీసుకుంటే కొందరికి అలెర్జీ, జలుబు, దగ్గు కూడా వస్తాయి. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి కేలరీలు పెరుగుతాయి. దీంతో తొందరగా బరువు పెరుగుతారు. జీర్ణ సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నవారు బరువు పెరగాలంటే మాత్రం తప్పకుండా వీటిని కలిపి తీసుకోవచ్చు. అది కూడా వైద్యుల సూచనల మేరకు మాత్రమే తీసుకోవాలి. వీటిని కలిపి కంటే వేరు వేరుగా తీసుకోవడమే ఆరోగ్యానికి మేలు అని చెబుతున్నారు.

# సీతాఫలం గింజలని పడేస్తున్నారా..!



సీజనల్‌గా దొరికే సీతాఫలం అంటే చాలా మందికి ఇష్టం. అసలు ఈ పండ్ల సీజన్ ప్రారంభమైందంటే చాలు.. బుట్టలు బుట్టలుగా వీటిని తింటారు. తినడానికి ఎంతో టేస్టీగా ఉండే ఈ పండులో విటమిన్ సి, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఫ్లేవనాయిడ్లు వంటివి పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే పోషకాలు బీపీని కంట్రోల్ చేయడంతో పాటు గుండె సమస్యలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. వీటిని తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుంది. అలాగే కంటి చూపును మెరుగుపరచడంలో కూడా సాయపడుతుంది. అయితే చాలా మంది సీతాఫలం తిన్న తర్వాత ఆ గింజలను పడేస్తుంటారు. వీటివల్ల కూడా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సీతాఫల్ గింజలతో కలిగే ప్రయోజనాలు ఏంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. సీతాఫలం పండుతో శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో పాటు వాటి గింజలతో జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. జుట్టుకు మేలు చేసే గుణాలు సీతాఫలం గింజల్లో పుష్కలంగా ఉన్నాయి. ఇవి కురులు రాలిపోయే సమస్యను తగ్గించడంతో పాటు జుట్టు బలంగా ఉండేలా చేస్తాయి. చుండ్రుని తగ్గించడంతో పాటు జుట్టు దట్టంగా పెరిగేలా చేస్తుంది. అయితే ఈ గింజలను మీరు తలకి రాసుకునే నూనె లేదా కొబ్బరి నూనెలో వేయాలి. సీతాఫలం తిన్న తర్వాత గింజలను శుభ్రం చేసుకోవాలి. వీటిని కొట్టి పౌడర్ చేసి తలకి రాసుకునే నూనెలో వేసి కాస్త మరిగించాలి. ఈ నూనె చల్లారిన తర్వాత జుట్టు కుదుళ్ల నుంచి అప్లై చేయాలి. ఆ తర్వాత ఒక పది నిమిషాల పాటు జుట్టును మర్దన చేసి తలస్నానం చేస్తే జుట్టు స్ట్రాంగ్‌గా పెరుగుతుంది. ఈ ఆయిల్‌ను వారానికి ఒకసారి అయిన తలకు అప్లై చేయడం వల్ల చుండ్రు తగ్గడంతో పాటు దురద కూడా తగ్గుతుంది. అయితే ఈ ఆయిల్ మార్కెట్‌లో కూడా దొరుకుతుంది. వీటిలో రసాయనాలు ఉండవచ్చు. కాబట్టి ఇంట్లోనే సహజంగా ఇలా తయారు చేసుకుంటే జుట్టు బలంగా పెరగడంతో పాటు పొడవుగా పెరుగుతుంది.

# తిన్న వెంటనే మలవిసర్జనకు వెళ్తున్నారా?



ఆహారం తీసుకోవడం ఎంత సాధారణమో టాయిలెట్ కి వెళ్లడం కూడా ప్రతి ఒక్కరి విషయంలో సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ. నిజానికి మల విసర్జన సరిగ్గా జరగకపోవడం కూడా పెద్ద ఆరోగ్య సమస్యనే అంటున్నారు నిపుణులు. ఇక ఈ సంగతి పక్కన పెడితే.. ఒక విషయం మీరు గమనించారా? చాలా మందికి తింటేనే వాష్ రూమ్ కు వెళ్లడం అలవాటు ఉంటుంది. చదవడానికి ఫన్నీగా అనిపించినా ఇదే నిజం. అంటే.. ఉదయం పూట కనీసం వారు అల్పాహారం చేస్తేనే మలవిసర్జన చేస్తారు అన్నమాట. రోజులో ఒకటి లేదా, రెండు సార్లు టాయిలెట్ కు వెళ్లడం కూడా చాలా మందికి సహజమే. అయితే మనం తీసుకున్న ఆహారం లోని పోషకాలను శరీరం గ్రహించిన తర్వాత.. మిగిలిన వ్యర్థాలు మలవిసర్జన రూపంలో బయటకు వస్తుంటాయి. అయితే.. ఆహారం తిన్న ప్రతిసారీ.. ఇలా బాత్రూమ్ వెళ్లాల్సిన పరిస్థితి వస్తే మాత్రం కచ్చితంగా ఆలోచించాలి. కొన్నిసార్లు విటమిన్ లోపం వల్ల కూడా తరచుగా మలం సమస్యలు ఏర్పడతాయి అంటున్నారు నిపుణులు. శరీరంలోని అన్ని విధులను సక్రమంగా నిర్వహించడం విటమిన్ల పని. విటమిన్లు ఎముకల బలాన్ని కాపాడటంలో సహాయం చేస్తాయి. మలం లేదా అతిసారం ×దీూ లక్షణం. ఈ సమయంలో ఏదైనా తిన్న వెంటనే టాయిలెట్‌కి వెళ్లాల్సి వస్తుంటుంది. ఐబీఎస్ లక్షణాలతో బాధపడేవారిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనిపిస్తుందట. కాబట్టి, అలాంటి వారు విటమిన్ డి ని అందించే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు నిపుణులు. లక్షణాలతో సంబంధం లేకుండా, ప్రకోప ప్రేగు సింద్రోమ్ కడుపు సమస్యలను కలిగిస్తుందట. కడుపు నొప్పి,కడుపు ఉబ్బరం, విరేచనాలు, మలబద్ధకం, అలసట, శక్తి లేకపోవడం, తిమ్మిర్లు, వెన్నునొప్పి, మూత్ర సమస్యలు మొదలైన లక్షణాలు కనిపిస్తుంటాయి. అంతేకాదు.. విటమిన్ డి లోపం వల్ల ఎముకలు కాల్షియంను గ్రహించలేవు అంటున్నారు నిపుణుల. క్రమంగా, బోలు ఎముకల వ్యాధి ఒక వ్యాధిగా మారుతుంది. ఎముకలు బలహీనంగా మారతాయి. చిన్నదెబ్బలకు ఎముకలు విరిగిపోతూ ఉంటాయి. అలాంటివారు.. విటమిన్ డి ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. ఇలా చేస్తే కాస్త సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ఉసిరిరసంతో మధుమేహానికి చెక్

ఆరోగ్యానికి ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. దీనిని డైలీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతుంటారు. రోజూ ఉసిరి కాయను తినడం వల్ల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఉసిరిలో ఎన్నో ఔషధ పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా శరీర ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే సీజనల్‌గా ఈ ఉసిరి ఎక్కువగా దొరుకుతుంది. ముఖ్యంగా ఈ సీజన్‌లో అయితే మార్కెట్లో తాజా ఉసిరికాయలు లభిస్తాయి. కొందరు ఉసిరితో పచ్చళ్లు కూడా చేసి పెట్టుకుంటారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని భావిస్తారు. అయితే ఉసిరి కాయను డైరెక్ట్‌గా తినడమే కాకుండా వీటితో జ్యూస్ చేసి కూడా తాగుతుంటారు. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయట. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. మరి మధుమేహులు ఈ జ్యూస్ తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఈ రోజుల్లో చాలామంది మధుమేహంతో ఇబ్బంది పడుతున్నారు. దీని బారిన పడితే ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే కొన్ని సార్లు మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. దీని బారిన పడిన వారు ముఖ్యంగా ఆహార విషయంలో అయితే చాలా అనిగి మనిగి ఉండాలి. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు మాత్రమే తీసుకోవాలి. స్వీట్లు, కొన్ని పండ్లు, తీపి పదార్థాల జోలికి అసలు వీరు పోకూడదు. అయితే మధుమేహం ఉన్నవారు ఉసిరి రసాన్ని తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఉదయం పూట ఉసిరి రసాన్ని తాగితే మధుమేహులకు మంచి ఫలితం ఉంటుందట. అయితే ఈ ఉసిరి జ్యూస్‌లో పసుపు, తేనె కలిపి తాగితే ఇంకా ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. కేవలం మధుమేహులకు మాత్రమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా ఉసిరి జ్యూస్ సాయపడుతుంది. డైలీ ఉసిరి రసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి విముక్తి కల్పిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఉసిరి బాగా ఉపయోగపడుతుంది. అయితే కేవలం వీటికే కాకుండా జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా ఉసిరి బాగా పనిచేస్తుంది. ఈ ఉసిరి ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. ఉసిరి కాయలను ఎండలో ఎండబెట్టి పౌడర్ చేసుకుని నిల్వ ఉంచుకోవాలి. ఈ పౌడర్‌ను తలకు పట్టిస్తే జుట్టు నిగనిగ లాడుతుంది. అలాగే ఉసరి కాయలను తిన్నా లేదా జ్యూస్ తాగిన చర్మం కూడా మెరుగుపడుతుంది. ఉసిరి రసంలో ఎక్కువగా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. కాబట్టి సీజనల్‌గా దొరికనప్పుడు అయిన కూడా ఉసిరిని డైలీ తినడం ఆరోగ్యానికి మంచిది.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110